





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

బుధవారం 18 జూన్ 2025 - పేజీలు 8


రాష్ట్రంలో నియోజకవర్గాల పుల్లర విభజన ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాలు పునర్విభజనతో 225 స్థానాలకు చేరే అవకాశం ఉంది. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం లో రెండు స్థానాలు అదనంగా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న గుంటూరు, నరసరావుపేట పార్లమెంట్ స్థానాల్లో రెండేసి చొప్పున మొత్తం నాలుగు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ఎక్కడెక్కడ కొత్త స్థానాలు ఏర్పాటు చేయాలో కూడా అధికారులు ప్రాథమికంగా నివేదిక తయారు చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సోమవారం జన గణనకు సంబంధించి నోటిఫికేషన్ కూడా జారీచేసింది. అసెంబ్లీ స్థానాలతో పాటు లోక్సభలో కూడా ఏపీలో ఏడు స్థానాలు అదనంగా పెరుగుతాయని చెబుతున్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 11 ఏళ్లకు నియోజకవర్గాల పునర్విభజన జరగటం విశేషం. దీంతోపాటు ఎస్సీ నియోజకవర్గాల రిజర్వేషన్ల ముఖచిత్రం కూడా మారే అవకాశం ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న తాడికొండ, ప్రత్తిపాడు, వేమూరు నియోజకవర్గాల రిజర్వేషన్లు కూడా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# నియోజకవర్గాల పునర్విభజనకు లైన్ క్లియర్..!

- ఏపీలో శాసనసభ స్థానాలు 175 నుంచి
- 225కు పెంపునకు మార్గం సుగమం
- కసరత్తు ప్రారంభించిన అధికారులు
- ఉమ్మడి గుంటూరు జిల్లా పై ప్రత్యేక దృష్టి
- జనాభా ప్రాతిపదికన కొత్త నియోజకవర్గాల ఆవిర్భావం
- ఇప్పుడున్న రిజర్వేషన్ స్థానాలు మారే అవకాశం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 134కు పెంపునకు మార్గం సుగమమైంది. దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ సోమవారం కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. జన గణన వచ్చే ఏడాది పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనుంది. రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత రెండు రాష్ట్రాల శాసన సభల్లో స్థానాల పెంపునకు లైన్ క్లియర్ కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014ను కేంద్రం జారీ చేసింది. దీంతో 2014, జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 170వ అధికరణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్రప్రదేశ్లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని విభజన చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది. విభజన చట్టం ప్రకారం 2019 నాటికే రెండు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం, కేంద్రం పూర్తి చేస్తాయని రాజకీయపార్టీలు ఆశిస్తూ వచ్చాయి. కానీ.. ఆ ఆశలు అడియాసలయ్యాయి.

**జన గణనతో ముడిపెట్టిన కేంద్రం**

జమ్మూ కశ్మీర్లో శాసనసభ స్థానాల పునర్విభజనకు మిగతా 3వ పేజీలో




## అమృత హాస్పిటల్లో వైద్యం విఫలం...?

### వైద్యం వికటించి యువకుడి మృతి - బాధిత కుటుంబం ఆవేదన

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గుంటూరు నగరంలోని ప్రముఖ హాస్పిటల్స్లో ఒకటిగా పేరొందిన అమృత హాస్పిటల్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. బాపట్ల జిల్లా కు చెందిన ఒక యువకుడికి గుంటూరులోని అమృత హాస్పిటల్లో శస్త్రచికిత్స (సర్జరీ) అనంతరం మరణించడం తీవ్ర సంచలనానికి దారితీసింది.

ఘటన వివరాలు:

బాపట్ల జిల్లాకు చెందిన వ్యక్తి గతంలో బాపట్లలో ఒక సర్జరీ చేయించుకున్నాడు. అయితే, ఆ సర్జరీ సరిగా జరగకపోవడంతో మెరుగైన చికిత్స కోసం గుంటూరు అమృత హాస్పిటల్ను ఆశ్రయించాడు. కానీ అక్కడ జరిపిన శస్త్రచికిత్స అనంతరం కొన్ని గంటల వ్యవధిలోనే మిగతా 3వ పేజీలో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో ఖచ్చితమైన నిబంధనలు లేవని ఆ శాఖ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సొంత గ్రామం, మండలాల్లో పోస్టింగ్ ఇవ్వవద్దని ఉన్నతాధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఐదేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సొంత ఊరితో పాటు, మండలాల్లో కూడా పోస్టింగ్ ఇవ్వొద్దని ప్రభుత్వం ఇటీవల స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీంతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఏ శాఖ ఉద్యోగులకు లేని నిబంధన తమకు ఎందుకు విధిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. తమకు ఇచ్చే తక్కువ జీతంతో కుటుంబం గడవడమే కష్టంగా ఉన్నప్పుడు పురుగు మండలాలకు వెళ్లి, అద్దె ఇంట్లో ఎలా ఉండగలుగుతామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పనులను సక్రమంగా చేస్తున్నామని వారు చెబుతున్నారు. జూన్ 30 లోగా ఈ బదిలీ ప్రక్రియలు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మేరకు ఉద్యోగులు కూడా దరఖాస్తులు చేసుకునే ప్రక్రియలో మునిగిపోయారు. పొరుగు మండలాల్లో తమకు అనుకూలమైన స్థానం కోసం వెతుకులాడుతున్నారు. 2025 మే 31 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి అయిన వారు తప్పనిసరిగా బదిలీపై వెళ్ళిపోవాల్సిందే అని ప్రభుత్వం ఆదేశించింది. ఈ బదిలీల్లో భాగంగా కొంతమందిని మాత్ర డిపార్ట్మెంట్లోకి పంపాలని భావిస్తున్నారు..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో సర్కార్ మెలిక..!

- జూన్ 30లోగా బదిలీల ప్రక్రియ పూర్తి
- 2025 మే 31 నాటికి ఐదేళ్లు సర్వీసు పూర్తయిన వారు తప్పనిసరిగా మారాల్సిందే
- సొంత ఊరు, మండలంలో పోస్టింగ్ ఇవ్వద్దని ఆదేశం
- సొంత మండలానికి దగ్గర ఉన్న గ్రామాల కోసం వెతుకులాట
- సర్కార్ పెడుతున్న మెలికకు బిత్తర పోతున్న ఉద్యోగులు

సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణ విధివిధానాలను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. దీంతో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఈ రూల్స్ ప్రకారం ఐదేళ్లుగా ఒకచోట పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలు తప్పనిసరి. అలాగే సొంత ఊరితో పాటుగా సొంత మండలాలలోనూ ఎట్టి పరిస్థితుల్లో మిగతా 3వ పేజీలో

## విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన పగడాల ఈశ్వర్ అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ సోమవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఎక్స్‌ప్లోరేషన్ అయాన్- డ్రివెన్ కోఆర్డినేషన్ ఫీచర్స్ ఆఫ్ స్కిఫ్స్ బేస్ లిగాండ్స్ డిరైవ్డ్ ఫ్రమ్ హెటిరోసైకిల్స్- అప్లికేషన్స్ టువర్డ్స్ ఆర్‌వోపీ అండ్ మెటల్ అయాన్ సెన్సార్స్ " అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ రవికుమార్ కొట్టలంక గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 4 ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన పగడాల ఈశ్వర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సత్తెనపల్లి పర్యటన



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో కొర్లకుంట శివనాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఓదార్చనున్న వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి. ఉదయం 9 గంటలకు తాడేపల్లి నుండి బయలుదేరి 11 గంటలకు రెంటపాళ్ల చేరుకుంటారని, రెంటపాళ్ళలో శివనాగ మల్లేశ్వరరావు విగ్రహావిష్కరణ తర్వాత వారి కుటుంబాన్ని పరామర్శించి 12 గంటలకు తిరిగి రెంటపాళ్ల గ్రామం నుండి ఒకటిన్నరకు తాడేపల్లి చేరుకుంటారని వైసీపీ కేంద్ర కార్యాలయ సమాచారం. వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న సత్తెనపల్లి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి. ఇదంతా నాన్నా నీకు ఒకవైపు అయితే పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వలేదని అనుమతి పై ఆలోచిస్తున్నామని పల్నాడు నిన్న ఎస్పీ శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో చెప్పడం గమనార్హం.

## బాలుడి వైద్య ఖర్చులకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ చేయూత




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన బాలుడి వైద్య ఖర్చులకు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులు ఆర్థిక చేయూతనందించారు. ఎర్రబాలెం ఎస్టీ కాలనీకి చెందిన భువనగిరి జగత్ కళ్యాణ్ (2సం) అనే బాలుడికి ఐరన్ గేటు తగలడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గివింగ్ బ్యాక్ టూ సొసైటీ బాలుడి వైద్య ఖర్చులకు మంగళవారం రూ. 20 వేల ఆర్థిక సహాయం చేసింది. సదరు చెక్కును మంగళగిరి ఎమ్మార్వో కె దినేష్ రాఘవేంద్ర చేతుల మీదుగా తండ్రి భువనగిరి ప్రశాంత్‌కు అందజేశారు. తమ సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించి తమ కుమారుడి వైద్య ఖర్చులకు సహాయం అందించినందుకు జగత్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో దినేష్ రాఘవేంద్ర మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో గివింగ్ బ్యాక్ టూ సొసైటీని ప్రారంభించి నిరుపేదల సమగ్ర అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమైన విషయమన్నారు. గివింగ్ బ్యాక్ టూ సొసైటీ లక్ష్యాలు, ఆశయాలు ఎంతో ఉన్నతంగా ప్రశంసించారు. భవిష్యత్‌లో గివింగ్ బ్యాక్ టూ సొసైటీ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థులకు, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుంటే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు.

# మంత్రి లోకేష్‌పై చేసిన ఆరోపణలు నిరూపించకపోతే వైసీపీ పార్టీ మూసివేయాలి

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనంను అమలు చేస్తే అది చూసి తట్టుకోలేని జగన్ రెడ్డి & కో నారా లోకేష్ మీద విషం చిమ్ముతుందని, దీనిని తాము ఏ మాత్రం సహించమని, చేసిన అసత్య ఆరోపణలు నిరాధారం అని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, నిరూపించపోతే వైసీపీ పార్టీ మూసివేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తల్లికి వందనం ఇచ్చిన హామీ ప్రకారం ఎంతమంది ఉంటె అంతమందికి "తల్లికి వందనం" డబ్బులు జమచేశాము.సంక్షేమం జరుగుతుంటే వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తూ నారా లోకేష్ మీద విషమ చిమ్ముతుంది. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్ కు చేరాయా? అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశ్నించారు. వైసీపీ చేసిన విమర్శలను చూసి ప్రజలు వైసీపీ అసహ్యించు కుంటున్నారు. ఇది వైసీపీలాగా అబద్దపు హామీలతో గెలిచి, మోసం చేసిన వైసిపి ప్రభుత్వం కాదు, ప్రజా మద్దతుతో గెలిచిన ప్రభుత్వమన్న విషయం జగన్ రెడ్డి & కో గుర్తించుకోవాలి. తమ మనుగడ కోసం నిరాధార ఆరోపణలు చేస్తాము అంటే కుదరదని హెచ్చరించారు. జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుందని, కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేశారని 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ మీ సతీమణి, సాక్షి పత్రిక యజమాని, భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అని ఎమ్మెల్యే విమర్శించారు. జగన్ హయాంలో ప్రతియేటా వివిధ కారణాలతో లబ్ధిదారులను తగ్గించుకుంటూ పోయారని 2021లో 44.48 లక్షల మంది లబ్ధిదారులు ఉంటే 2023కి ఆ సంఖ్య 42.61 లక్షలకు పడిపోయిం దన్నారు. నేడు కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది లబ్ధిదారులకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# అరాచక శక్తుల కోసమే జగన్ పర్యటనలు : ఎమ్మెల్యే కన్నా ఆగ్రహం



**గుంటూరు మేజర్ న్యూస్ :** అరాచక శక్తులను ప్రోత్సహించడానికి జగన్ రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారని, రాత్రి చంపి ఉదయాన్నే దండ వేయడానికి వచ్చినట్లుగా జగన్ పర్యటన ఉంటుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఎద్దేవా చేశారు. మాజీ సిఎం జగన్ బుధవారం రెంట పాళ్ళలో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం వైసిపి నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గుంటూరు లోని తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటల్లో నాగమల్లేశ్వరావుకు మృతికి వైసిపి నేత జగనే కారణం. గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో జగన్ గెలుస్తాడనే నమ్మకంతో అతను బెట్టింగులు కాసి ఆర్థికంగా నష్టపోయాడు. ఫలితంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు అనేది వాస్తవం. పోలీసుల హింస వల్ల చనిపోయాడని ప్రచారం చేయటం బాధాకరం. ప్రస్తుతం జగన్ రాజా రెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడు. ఏ పార్టీ వ్యక్తి అయినా చనిపోవటం బాధాకరం. జగన్ వలనే చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి జగనే వస్తున్నాడు. తెనాలిలో జగన్ ప్రభుత్వంలోనే రౌడీ షీట్లు పెట్టి వారిని పోలీసులు కొట్టారంటూ పరామర్శ కు వెళ్ళాడు. నాగమల్లేశ్వరావుపై రెండు కేసులున్నాయి. ఛలో ఆత్మకూరుకు చంద్రబాబు పిలుపునిస్తే తన పాలనలో వెళ్ళకుండా జగన్ అడ్డుకున్నారు. ప్రస్తుతం ప్రజాస్వామ్య పాలనలో జగన్ స్వేచ్ఛగా పర్యటనలు చేస్తున్నాడు. కాని రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ విమర్శిస్తున్నారు. తల్లికి వందనం ఇవ్వట్లేదని తప్పుడు ప్రచారం చేశారు. పర్యటన విరమించుకోవాలని జగన్ కు సలహా ఇస్తున్నాను. మనిషి పోయిన ఏడాది తర్వాత నానా హంగామా చేస్తూ సత్తెనపల్లికి వచ్చి ఓదార్పు యాత్ర చేయటం విడ్డూరంగా ఉంది. వైసీపీ ఉప సర్పంచ్ నాగమల్లేశ్వరరావు మరణానికి కూటమి ప్రభుత్వమే కారణం అంటున్నాడు. అది ఎలాగో మరి. అతను చనిపోయింది బెట్టింగ్ వల్ల. అప్పటికి జగనే అధికారంలో ఉన్నది. ప్రస్తుతం జగన్ ప్రవర్తన నచ్చక నలుగురు సత్తెనపల్లి మున్సిపల్ వైసిపి కౌన్సిలర్లు టిడిపిలో చేరుతున్నట్లు కన్నా సూచించారు. అనంతరం తోట వెంకట సుధారాణి, సెగ్గం పద్మావతి, కాకుమాను రవి, శెట్టి ఆనంద్ లు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

## తల్లికి వందనం పథకం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని నిరసన

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తల్లికి వందనం పథకం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు వర్తింపజేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం అర్జీలు పెట్టి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పారిశుధ్య కార్మికులకు అమలు చేయకపోవడం దారుణమైన అన్నారు. అతి తక్కువ వేతనాలు తీసుకుంటూ పని చేస్తున్నారని అన్నారు. తల్లికి వందనం పథకం మున్సిపల్ పరిస్థితి కార్మికులకు వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మంగళగిరి పట్టణ అధ్యక్షురాలు కే వెంకటేశ్వరమ్మ, నాయకులు వై శివ నాగేశ్వరావు, ఎం నాగార్జున తదితరులు పాల్గొన్నారు. అనంతరం అర్జీలను కార్పొరేషన్ కార్యాలయంలో అందజేశారు.





## 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో కూటమి ప్రభుత్వం సుమారు రూ.138 కోట్ల నిధులతో మంగళగిరిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ అధికారులకు సూచించారు. మంగళవారం నగరంలోని ఆటోనగర్ ఏపీఎంఎస్ఐడీసీ కార్యాలయంలో ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేసి రానున్న ఏడాది నాటికి రోగులకు వైద్య సేవలు అందించేలా అధికారులు తమ వంతు కృషి చేయాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖపట్నం విచ్చేయనున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పీఎస్ గిరీషా, ఛీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పబ్బం గడుపుకునేందుకే పరామర్శ యాత్రలు

## ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజకీయ పబ్బం గడుపుకునేందుకే వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి పరామర్శ పేరుతో యాత్రలు చేస్తూ నిత్యం రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నాడని, ప్రభుత్వ వేధింపులతోనే వైసీపీ నాయకుడు నాగమల్లేశ్వరరావు చనిపోయారని అసత్య ప్రచారం చేయడం దారుణమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. అరాచకశక్తులను ప్రోత్సహిస్తూ కూటమి ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం దుర్మార్గమని, ఇలాంటి ఘటనలను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జగన్ ఇచ్చిన తప్పుడు సర్వే రిపోర్టులతో 2024 ఎన్నికల బెట్టింగ్‌లో వైసీపీ నాయకుడు నాగమల్లేశ్వరరావు రూ.10 కోట్ల పోగొట్టుకున్నారని, అప్పుల వారి నుంచి అవమానాలు భరించలేక ఆయన 2024 జూన్ 9న ఆత్మహత్య చేసుకున్నారని... కూటమి ప్రభుత్వం ఏర్పడకముందే వేధింపులంటూ వైసీపీ నాయకులు



ప్రచారం చేస్తున్నారని, నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు జగనే ముమ్మాటికి కారణమన్నారు. నాగమల్లేశ్వరరావు అతి నమ్మకానికి అసలు కారణం జగనేనని, వైనాట్ 175 అనే ఎన్నికల ప్రచారం చేసి పార్టీ నాయకులను, కార్యకర్తలను నమ్మించారని అన్నారు. ఎన్నికల పోలింగ్ తరువాత, ఫలితాల ముందు మెజారిటీ సర్వే సంస్థలు వైసీపీ ఓడిపోతోంది అని చెబుతున్నా... "వైనాట్ 175, మనం క్లీన్ స్వీప్ చేస్తున్నాం" అని ముందురోజు కూడా జగన్ పెద్దఎత్తున ప్రచారం చేయించి పార్టీ వర్గాలను, అభిమానులను నమ్మించాడని, కారణంగా పలువురు వైసీపీ కార్యకర్తలు, నాయకులు గుడ్డిగా జగన్‌ను నమ్మి కోట్లలో పందెలు కాసి నష్టపోయారని అన్నారు. జగన్‌ను నమ్మి కుటుంబసభ్యులతో పాటు చాలా మంది నాశనమయ్యారని, గొడ్డలిపోట్ల హత్యలు, గులకరాళ్ల దాడులు ఇలా ఇతరుల ఖాతాలో వేసే కథలు చెప్పడంలో జగన్ సిద్ధహస్తుడు అన్నారు. చావుల కోసం ఎదురుచూస్తూ... రాష్ట్రానికి వచ్చి శవ రాజకీయాలు చేసే జగన్... తన అతి ప్రచారం వలన భూములను పందెం కాసి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొన్నాడనే పశ్చాత్తాపం కూడా లేకుండా నాగమల్లేశ్వరరావు చావును కూడా రెడ్ బుక్ ఖాతాలో వేసి రాజకీయ కుట్రకు తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది క్రితం వైసీపీ నాయకుడు నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు పాల్పడితే ఇప్పుడు విగ్రహా ఆవిష్కరణ పేరుతో ఈనెల 18న పల్నాడు జిల్లా రెంటపాల్లలో పరామర్శ పేరుతో యాత్ర చేయడం శోచనీయమన్నారు.

# యోగాంధ్ర - 2025కు ఏర్పాట్లు పూర్తి





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి గుంటూరు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, యూనివర్సిటీ అధికారులు సంయుక్త ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం తెలిపారు. వర్సిటీ క్రీడా ప్రాంగణంలో బుధవారం ఉదయం 6:30 గంటల నుండి ఈ యోగా వేడుకలు

- **10 వేల మందితో యోగా వేడుకలు**
- **విజయవంతానికి సమిష్టిగా కృషి చేద్దాం**
- **రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం**

జరుగుతాయన్నారు. యూనివర్సిటీ కళాశాలలతో పాటు, అనుబంధ కళాశాలలకు చెందిన సుమారు 10వేల మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ వేడుకలను సమిష్టిగా విజయవంతం చేద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి, యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జి. గణేష్ కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ తేజ, వర్సిటీ రెక్టార్ ఆచార్య కే. రత్నషీలా మణి తదితరులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో సర్కార్ మెలిక..!

(మొదటి పేజీ తరువాయి)

పోస్టింగ్ ఇవ్వకూడదని ఏపీ ప్రభుత్వం విధివిధానాల్లో స్పష్టం చేసింది. జూన్ 30వ తేదీలోపు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది. సచివాలయ ఉద్యోగుల హేతుబద్ధీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం విధివిధానాలు జారీ చేసింది. 2025 మే 31 నాటికి ఐదేళ్లు పూర్తి చేసుకున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని ప్రభుత్వం విధివిధానాలలో నిర్దేశించింది. ఐదేళ్లు పూర్తి కానివారు వ్యక్తిగతంగా బదిలీ చేయాలని కోరితే.. వారి అభ్యర్థన మేరకే బదిలీలు చేయాలని స్పష్టం చేసింది. అలాగే ఏ ఉద్యోగికి కూడా తన సొంత మండలం, గ్రామంలో పోస్టింగ్ ఇవ్వకూడదని స్పష్టం చేసింది. భార్యాభర్తలు ఇద్దరూ సచివాలయ ఉద్యోగులు అయితే.. వారికి ఒకే ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీ ప్రక్రియను జూన్ 30లోపు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు 2019, అక్టోబరు 2న వైసీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ అమల్లోకి తెచ్చారు. ప్రజలకు సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను అమల్లోకి తెచ్చారు. అయితే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు తమ సొంతూరులో పనిచేయకూడదని అప్పటి ప్రభుత్వం నిబంధన తెచ్చింది. ఇప్పటి టీడీపీ ప్రభుత్వం..సొంత మండలంలో కూడా పోస్టింగ్ ఇవ్వొద్దని రూల్ తెచ్చింది. దీంతో పొరుగున ఉన్న మండలాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. మరోవైపు 2024 సెప్టెంబరులో ఏపీ ప్రభుత్వం సాధారణ బదిలీలు చేపట్టింది. అయితే ఆ సమయానికి గ్రామ, వార్డ సచివాలయ ఉద్యోగుల పదవీ కాలం అయిదేళ్లు పూర్తికాలేదు. దీంతో కౌన్సెలింగ్ ద్వారా 20 శాతం మందిని చేశారు. తాజాగా దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న వారిని బదిలీలు చేయనున్నారు. దీంతో 80 శాతానికిపైగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు బదిలీ కానున్నారు. మరోవైపు పౌర సేవలను మరింత సులభతరం చేసేందుకు గ్రామ, వార్డు సచివాల యాలను క్లస్టర్లుగా విభజిస్తోంది ఏపీ ప్రభుత్వం. ఇటు సచివాలయాల ఉద్యోగుల రెగ్యుల రైజేషన్, అటు బదిలీలు ఒకేసారి జరుగునున్నాయి. గతంలో ఒక సచివాలయంలో 8 నుంచి 11 మంది ఉద్యోగులు ఉండగా.. తాజా మార్గదర్శకాలతో 'ఏ' కేటగిరి సచివా లయాల్లో ఆరుమంది. బీ కేటగిరీ సచివాలయాల్లో ఏడుమంది, సీ కేటగిరీ సచివాల యాల్లో 8 మంది ఉద్యోగులు ఉంటారు.

## చేబ్రోలులో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మంగళవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఊహారాణి మాట్లాడుతూ యోగ డే (సాసా) స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. దీనిలో భాగంగా అన్ని గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలాన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో గ్రామంలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం ఒక ప్రత్యేకత అన్నారు. అయితే జూన్ 21న మండల వ్యాప్తంగా చేపట్టనున్న అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. అలానే ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే (సా సా) స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సూచనలు చేశారు. నీరు – మీరు నేపథ్యం అంశం తో జరిగే ఈ కార్యక్రమం లో సభలు ర్యాలీలు మానవహారాలు మొదలగు ప్రచార ద్వారా నీటిని సక్రమంగా వినియోగించుటలో పౌరుల పాత్ర తెలిపేలా మరియు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు అయ్యే విధముగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించటానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్, ఎంసిఓ ఎస్.బి.ఎం.ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల పునర్విభజనకు లైన్‌క్లియర్.!!

(మొదటి పేజీ తరువాయి)

2022, మే 5న కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనూ శాసనసభ స్థానాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కె.పురుషోత్తం రెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై కేంద్రం అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. దేశంలో జన గణన ప్రక్రియ 2026లో పూర్తవుతుందని.. ఆ తర్వాతే విభజన చట్టంలో సెక్షన్–26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పెంపునకు నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని స్పష్టం చేస్తూ అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. ఈ పిటిషన్‌పై తీర్పును ఏప్రిల్ 30న సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం రిజర్వు చేసింది.

**ప్రజల సౌకర్యం.. పాలన సౌలభ్యమే ప్రాతిపదికగా:**

జన గణన ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న అంశం ఏపీ విభజన చట్టంలో ఎక్కడా లేదు. ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళికంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. కానీ.. కేంద్రం జన గణనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పునర్విభజనను ముడిపెట్టడం గమనార్హం. వాస్తవానికి జన గణన 2020లో ప్రారంభమై 2021 నాటికి పూర్తి కావాలి. కానీ.. 2020 ఫిబ్రవరి నుంచి 2022 వరకూ కరోనా మహమ్మారి మూడు విడతలుగా దేశ వ్యాప్తంగా ప్రబలింది. దీంతో జన గణనను అప్పట్లో కేంద్రం వాయిదా వేసింది. అంతలోనే 2024 సార్వత్రిక ఎన్నికలు ముంచుకు రావడంతో ఆ అంశం మరుగున పడింది.

## అమృత హాస్పిటల్‌లో వైద్యం విఫలం...?

(మొదటి పేజీ తరువాయి)

అతను మృతి చెందాడు. ఈ ఘటన తీవ్రంగా చర్చనీయాంశంగా మారింది. మృతుడి బంధువుల కథనం ప్రకారం, శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో తాము హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించగా, సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, పైగా హుటాహుటిన పరిస్థితిని అదుపు చేయడంలో వైఫల్యం ఎదురైందని వారు ఆరోపిస్తున్నారు.

**'సెట్టిల్మెంట్' ఆరోపణలు...?**

ఈ ఘటనపై కొంత మంది వ్యక్తులు ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న టీ షాప్‌ను కూడా మూసివేయడం గమనార్హం. అంతేకాకుండా మధ్యవర్తిత్వంతో ఆర్థిక సెటిల్మెంట్ జరిగిందని మృతుడి బంధువులు తెలిపారు!

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు:**

ఇలాంటి ఘోర ఘటనలు జరిగినా, సంబంధిత వైద్యాధికారులు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హాస్పిటల్స్ పై నిఘా లేకపోవడం వల్ల ఈ ఘటనలు అర్ధరాత్రి గంటలలో నిర్భందంగా జరుగుతున్నాయని నిఘా వర్గాలు వెల్లడించాయి.

**ప్రజల్లో ఆందోళన:**

ఈ ఘటన ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. "ఎవరైనా ఒక వ్యక్తి హాస్పిటల్‌కి వెళ్లి సురక్షితంగా తిరిగి రావాలన్నదే ఆశ. కానీ ఇలాంటి ఘటనలు ఆ నమ్మకాన్ని చంపుతున్నాయి" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఆసుపత్రులపై కఠిన నిఘా ఏర్పాటు చేసి, పేషెంట్ల ప్రాణాలతో చెలగాటం ఆపాలన్నది సమాజం కోరుకున్నది.

## ఆర్.వి.ఆర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

**గుంటూరు, మేజర్ న్యూస్:**



స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గోపు వీరాంజనేయులుకు విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్శిటీ, బెల్గాం డాక్టరేట్ ప్రదానం చేసింది. అధ్యాపక వృత్తిలో 16 సంవత్సరాలు అనుభవం గడించిన శ్రీ గోపు వీరాంజనేయులు **పెర్ఫార్మెన్స్ ఎవల్యూషన్ ఆఫ్ కంట్రోల్ స్ట్రాటజీస్ ఫర్ మైక్రో గ్రిడ్** అనే అంశంపై విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్శిటీకి చెందిన డా. ఎం.ఎస్. నాగరాజ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను పి.హెచ్.డి., పొందారు. ఈ సందర్భంగా కళాశాలలో పి.హెచ్.డి కలిగిన స్టాఫ్ మొత్తము 162 మంది వున్నారని, పరిశోధనలను కళాశాల ప్రోత్సహిస్తుందని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. గోపు వీరాంజనేయులు పి.హెచ్.డి., పొందిన సందర్భంగా కళాశాల కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్, అకడమిక్స్ అండ్ ఆర్,డి డా.కొమ్మినేని రవీంద్ర, డైరెక్టర్, ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డా.శ్రీనివాస రావు, ఈఈఈ విభాగాధిపతి డా.కె.చంద్రశేఖర్, తదితరులు ఆయనను అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని 33 మంది లబ్ధిదారులకు రూ. 24.37 లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆరోగ్యాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. అనారోగ్యంతో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంతో పాటు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ నగదు అండగా నిలుస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్స్‌లలో విద్యార్థుల ఆకలి కేకలు..

గుంటూరు, రూరల్, మేజర్ న్యూస్ :



గుంటూరులోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం, ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో బీసీ హాస్టల్స్ సమస్యలపై, ఇబ్బందులపై బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ బీసీ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థుల సమస్యలపై హాస్టల్‌లలో ఎన్నోసార్లు మేము సందర్శించి పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని తెలియజేశారు. బిసి హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలు మీకు కనిపించడం లేదా. బీసీ హాస్టల్ విద్యార్థుల ప్రధాని డిమాండ్లు బీసీ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులకు తక్షణమే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, రాష్ట్రంలో అన్ని బీసీ హాస్టల్స్ కి తక్షణమే శాశ్వత భవనాలు నిర్మించాలని, బీసీ హాస్టల్స్ ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని పోటీ పరీక్షలలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్న ఫీజు సడలింపు నిబంధనలకు అనుగుణంగా బీసీ విద్యార్థులకు కూడా పీజీ సడలింపు ఇవ్వాలని క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. ఓబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఉప్పర నాగేశ్వర రావు మాట్లాడుతూ బీసీ హాస్టల్స్‌లలో విద్యార్థులకు జరుగుతున్న సమస్యలపై రాష్ట్ర పర్యటనలో భాగంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. బీసీ విద్యార్థులకు జరుగుతున్న ఇబ్బందులపై త్వరలో విజయవాడలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కుమ్మర క్రాంతికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి నాయకులు ప్రసన్నకుమార్, ఎఱ్ఱా గ, వెంకట్, అనిల్, బ్రహ్మంగారు, ప్రసాద్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు పానుగోటి మౌనికకు డాక్టరేట్ ప్రదానం

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

అమరావతి రోడ్డు గల హిందూ ఫార్మసీ కళాశాల ఫార్మకాలజి డిపార్టుమెంటు అసిస్టెంట్ ప్రొఫెసర్ పానుగోటి మౌనిక కు కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ విశ్వ విద్యాలయం (కే ఎల్ యూనివర్సిటీ) వారు డాక్టరేట్ ప్రదానం చేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు .కె.ఎల్.కాలేజీ ఆఫ్ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్, ప్రిన్సిపల్ గుంటుపల్లి చక్రవర్తి పర్యవేక్షణ లో "ఖెల్లిస్, మోరిస్ హైడ్రేట్ యొక్క డైయురిటిక్, సామర్థ్యాన్ని ఇథిలీస్ గ్లైకాల్ ప్రేరిత యురోలిథియాసిస్ అనే అంశం పై విస్టార్ ఎలుకలలో పరిశోధన చేశారు." ఈ పరిశోధన చేసినందుకు డాక్టరేట్ సాధించారన్నారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు డాక్టరేట్ పొందిన అధ్యాపకులు 13 మంది ఉండటం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి డా.ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మకాలజీ హెచ్.ఒ.డి. డాక్టర్ దేసు బ్రహ్మ శ్రీనివాస రావు, సహచర అధ్యాపకులు, సిబ్బంది, డాక్టరేట్ సాధించిన పానుగోటి మౌనికకు అభినందనలను తెలియచేశారు.



# తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు భరోసా

- గత పాలనలో రాష్ట్రం సర్వనాశనం..!
- సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తాం..!
- తల్లుల ఖాతాలో రూ.10 వేల 91 కోట్ల నగదు జమ
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**

పేదింటి తల్లుల ఆత్మగౌరవం "తల్లికి వందనం" పథకమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి, బడులు తెరిచే సమయానికి సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన తల్లికి వందనం పథకం అమలు చేసి, నగదును తల్లుల ఖాతాలలో జమ చేశామని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం కన్నా రెట్టింపు మిన్నగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం పాలనలో 42 లక్షల 61 వేల 965 మంది విద్యార్థులకు అమ్మఒడి కింద రూ. 5 వేల 540 కోట్లు ఖర్చు చేస్తే.. , కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ద్వారా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు రూ. 10 వేల 91 కోట్ల నగదు ఖర్చు చేశామని వివరించారు. దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు అధనంగా అందించామని ఆయన చెప్పారు. అలానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, మత్స్యకారుల అందించే భృతి, అన్నదాత సుఖీభవ వంటి వాటికి గత ప్రభుత్వంతో పోల్చుకుంటే రెట్టింపు నిధులు ఖర్చు చేస్తున్నామని నిధుల లెక్కలను మీడియా వివరించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలవుతున్న పథకాలపై ప్రతిపక్ష నాయకులకు దమ్ముంటే చర్చకు రావాలని జూలకంటి సవాలు విసిరారు.

**తల్లిని గౌరవించలేని మానసిన దౌర్భాగ్యుడు మాజీ సీఎం ..!**



తల్లి విజయమ్మను గౌరవించలేని మానసిక దౌర్భాగ్యుడు మాజీ సీఎం అని, తల్లికి వందనం పథకాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే జూలకంటి విమర్శించారు. తల్లి, చెల్లిని పక్కరాష్ట్రాలకు తరిమి, రాజధాని ప్రాంతంలో ఉంటున్న మాజీ సీఎం.., అమరావతిని వేశ్యా రాజధాని అని వ్యాఖ్యలు చేయించడం తన సైకోయిజానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వంపై నిత్యం అబద్దాలను వండివారుస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వంటి అనేక అంశాల్లో ఎక్కడా రాజీపడకుండా విద్యార్థులకు అందజేస్తున్నామని ఆయన వెల్లడించారు. గతంలో చిక్కిల నుంచి ట్యాబుల వరకు చేసిన స్కాం లు ప్రజలకు తెలుసన్నారు. దోపిడికి కాదేది అనర్హం అన్నట్లు గత పాలనలో అరాచకం రాజ్యమేలిందన్నారు. ఇద్దరి బిడ్డలకు అమ్మఒడి ఇస్తానని చెప్పి.. ఒక్కరితో సరిపెట్టుకుని.. నేడు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకం వర్తింపజేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు.

**కుట్రలు ఎన్ని చేసినా పథకాలు ఆగవు..!**

రాజకీయ కుట్రలు ఎన్ని చేసినా.. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలపై ఇచ్చిన హామీలు ఆగవని ఎమ్మెల్యే జూలకంటి భరోసా ఇచ్చారు. తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి.., కూటమి ప్రభుత్వం సత్తా ఏంటో ప్రతిపక్షానికి తెలిసొచ్చేలా చేసిందని ఆయన అన్నారు. రూ.2 వేలు మంత్రి లోకేష్ జేబుల్లోకి వెళ్లాయని విమర్శిస్తున్న వాళ్లకి.., గతంలో అమ్మ ఒడి పథకంలో కట్ చేసిన రూ.2 వేలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. పాఠశాల అభివృద్ధికి నిధుల కింద నగదును మినహాయించి నగదును పాఠశాల ఖాతాలో జమ చేయడం జరుగుతోందన్నారు. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలెండర్లను ఇప్పటికే అందిస్తున్నామని., అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కూడా అమలు సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్ ప్రమాణం ఆగష్టు 15 నుంచి అమలుకానున్నదని ధీమా వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతిఇంటికి శుద్ధ జలాల పంపిణీ కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఇరువురు రైతుల బలవన్మరణం

## సాగుతో నష్టాలు, ధరల పతనంతో అప్పులపాలైన రైతులు పురుగుమందు తాగి తనువుచాలించిన వైనం తూబాడు, నాదెండ్ల గ్రామాల్లో విషాదం

**యడ్లపాడు,నాదెండ్ల, మేజర్ న్యూస్:**

ఆరుగాలం కష్టించి,ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటంతో నష్టపోయిన ఇరువురు రైతులు బలవన్మరణానికి పాల్పడిన విషాదకర సంఘటనలు పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలో చోటు చేసుకున్నాయి. వివరాలలోకి వెళ్లే మండలం లోని తూబాడు గ్రామానికి చెందిన సిరిబోయిన గోపాలరావు (43), నాదెండ్ల గ్రామానికి చెందిన నాస్యం ఆదినారాయణ (45) పురుగు మందు తాగి ప్రాణాలు విడిచారు.

**రుణదాతల ఒత్తిడి, అవమానంతో కుంగిపోయి....**



సిరిబోయిన గోపాలరావు, తూబాడు

తూబాడు గ్రామానికి చెందిన సిరిబోయిన గోపాలరావు (43) వ్యవసాయ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన స్వంత పొలం 30 సెంట్లు ఉంది. ప్రతి ఏటా తన స్వంత పొలంతో పాటు కొంత భూమి కౌలుకు తీసుకుని పంటలు సాగుచేస్తున్నాడు. ఈ ఏడాది ఐదెకరాల్లో మిర్చి, పదెకరాల్లో పొగాకు సాగు చేశాడు. చీడపీడల కారణంగా మిర్చి దిగుబడి రాక నష్టపోయాడు. పొగాకు సాగులో దిగుబడి బాగున్నా ధరలు పతనమవటం, కొనే నాధుడు లేకపోవటంతో ఇంటి సమీపంలోనే పొగాకు నిల్వచేసి పట్టలు కప్పి భద్రపరిచాడు. పంటల సాగులో సుమారు రూ.20–25 లక్షల వరకూ నష్టాలపాలయ్యాడు. రుణదాతల నుండి నిత్యం ఒత్తిడులు రావటంతో సతమతమయ్యేవాడు. అదీ గాక సోమవారం ఉదయం గ్రామానికి చెందిన ఓ పురుగుమందుల దుకాణదారుడు బాకీ వసూలులో భాగంగా గోపాలరావుకు చెందిన ట్రాక్టర్ను దౌర్జన్యంగా తీసుకెళ్ళాడు. దీంతో మరింత కుంగిపోయిన గోపాలరావు సోమవారం సాయంత్రం తన ద్విచక్రవాహనం తీసుకుని ఇంటి నుండి వెళ్ళిపోయాడు. రాత్రైనా ఇంటికి రాకపోవటంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు వెతుకులాట ప్రారంభించారు. మంగళవారం ఉదయం పడమర పొలం వెళ్ళే దొంక రోడ్డులో విగతజీవిగా కనిపించటంతో తోటి రైతులు కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. మృతుడి సమీపంలోనే ద్విచక్రవాహనం. చెప్పులు, పురుగుమందు డబ్బా పడి ఉన్నాయి. గోపాలరావు మృతదేహాన్ని చూడడం తోటే సభ్యులు తీవ్రవిషాదంలో మునిగిపోయారు. మృతుడికి సొంత ఇల్లు లేకపోవటంతో సోదరుని ఇంటికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య భవాని, కుమారులు వెంకటేష్, గంగాధర్ ఉన్నారు.

**అప్పులు ఒకవైపు, గిట్టుబాటు ధరలు మరోవైపు**



నాస్యం ఆదినారాయణ నాదెండ్ల

మండల కేంద్రమైన నాదెండ్ల రామాపురం కాలనీకి చెందిన నాస్యం ఆదినారాయణ (45) ఒక టిన్నర ఎకరం సొంత భూమితో పాటూ 70 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తుంటాడు. ఈయన తండ్రి వీరనారాయణ 2017లో గుండెపోటుతో మృతి చెందటంతో వారసత్వంగా ఎకరంన్నర సంక్రమించింది. ఈ ఏడాది 70 ఎకరాల్లో పత్తి, మిర్చి, శనగ, పొగాకు సాగు చేశాడు. పెరిగిన సాగు ఖర్చులు, తగ్గిన దిగుబడులు, ధరల పతనంతో తీవ్రంగా నష్టపోయారు. సుమారు రూ.50–80 లక్షల వరకూ అప్పులున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధతో నిత్యం మదనపడేవాడు. కుటుంబ సభ్యులతో చెప్పుకుని కుంగిపోయేవాడు. సోమ వారం రాత్రి 10 గంటల దాటాక ఇంటి నుండి ద్విచక్రవాహ నంపై వెళ్ళాడు. పురుగు మందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మంగళవారం తెల్లవారు జామున బహిర్భూమికి వెళ్ళే వ్యక్తులు మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు.

మృతుడి భార్య రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని చిలకలూరి పేట ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడు ఆదినారాయణ ఎంతో నిజాయితీ ఉన్న వ్యక్తిగా గ్రామస్తులు చెప్పుకుంటున్నారు. పెట్టుబడి నిమిత్తం తీసుకున్న డబ్బు వడ్డీతో కలిపి చెప్పిన సమయానికి ఇచ్చేవాడని చర్చించుకుంటున్నారు. పంటల సాగులో వచ్చిన నష్టం నుండి తేరుకోలేక బలవంతంగా ప్రాణాలు తీసుకున్నాడని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఇరువురు రైతుల మరణంతో తూబాడు, నాదెండ్ల గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి.

# బిజెపి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

**రెంటచింతల, మేజర్ న్యూస్:**



పల్నాడు జిల్లా రెంటచింతల మండలంలోని రెంటచింతల గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల నందు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజక వర్గం బిజెపి సీనియర్ నాయకులు పోకూరి కాశీపతి మాట్లాడుతూ మోడీ గారి 11 సంవత్సరాల పరిపాలన మరియు వికసిత భారతదేశపు అమృతకాలం సేవ సుపరిపాలన మరియు పర్యావరణ పరిరక్షణ యోగ గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాశం మట్టారెడ్డి కోశాధికారి కొత్త రాజేశ్వరరావు ఉపాధ్యక్షులు మండలం సురేష్ బాబు మరియు పెనుగొండ కుమార్ షేక్ చిన్న హుస్సేన్ నేతాజీ ప్రధానోపాధ్యాయులు మోహన్ సింహాద్రి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఖరీఫ్ సాగుకు సమాయత్తం కావాలి

**నూజెండ్ల మేజర్ న్యూస్ :**

మండలంలోని కమ్మవారిపాలెం, నూజెండ్ల రైతు సేవా కేంద్రాల్లో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి యల్. ఎలీషా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పచ్చిరొట్ట పైర్ల సాగు వల్ల కలిగే లాభాలు, అలాగే ప్రైవేటు విత్తన వ్యాపారుల నుండి విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి మండలంలో 10,138 మంది రైతులు ఈ-కేవైసీ నమోదు చేసుకోగా, ఇప్పటివరకు 9,875 మంది రైతుల ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న 50% రాయితీతో జనుము, జీలుగా, పిల్లిపెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణకు కృషి చేయండి




**తెనాలి, మేజర్ న్యూస్ :**

పట్టణంలోని మారీస్ పేట, లక్ష్మీనగర్ కాలనీలలో స్థానిక మలేరియా ఫైలేరియా సిబ్బంది మరియు వార్డు హెల్త్ సెక్రటరీలతో మలేరియా మాసోత్సవములపై ర్యాలీ మంగళవారం నిర్వహించారు. మలేరియా వ్యాధితో పాటు దోమల వ్యతిరేక నినాదాలు చేస్తూ కరపత్రాలు పంచాపెట్టారు. ప్రజలకు దోమల పట్ల, మలేరియా వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక మారీస్ పేటలోని నల్లమోతుచెంచు రామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు మలేరియా మాసోత్సవములపై అవగాహన కల్పించారు. నీటి నిల్వలుఉన్నచోట దోమలు గుడ్లు పెట్టి తమ సంతతిని పెంచుకొనుట ద్వారా వివిధ రకాలైన వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్ట వచ్చునని తెలిపారు.

2027 నాటికి భారత దేశంలో మలేరియా పూర్తిగా నిర్మూలించాలని,2030 నాటికి మలేరియా రహిత భారత దేశంగా ఏర్పడాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు ఉపాధ్యాయులతో మలేరియా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్ర మంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు షేక్ కరీముల్లా, ఎన్ సిసిఆఫీసర్ పులి భాస్కరరావు,ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాసరావు,గ్రామీణసబ్ యూనిట్ అధికారి వంగలపున్నారెడ్డి, పట్టణసబ్ యూనిట్అధికారిశ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్యవిస్త రణాధికారి అందెబాల చంద్ర మౌళి, ఎస్ హెచ్ఐ గుద్దంటిరవికుమార్, హెల్త్ సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు దాసరి నాగమల్లేశ్వరరావు, బందారు మల్లేశ్వరరావు తిరువీధుల శివరాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ షేక్ రఫీద్, షేక్ నవీద్, షేక్ కరిముల్లా, ఆలావేణుగోపాల్, సంకాశరత్ బాబు, మున్నంగిరత్నాకర రావు, షేక్ భాషీద్, ఏఎన్ఎంలు ఆశాకార్యకర్త నాలి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది: ఏవో రామమ్మ



**మాచవరం, మేజర్ న్యూస్ :**

మాచవరం మండలంలోని ఆకు రాజు పల్లి మరియు గంగిరెడ్డిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని కే రామమ్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులతో సమావేశంలో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకానికి రైతులు ఈ కేవైసీ చేయవలసిన అవసరం లేదని వివిధ ప్రభుత్వ పథకాల డేటా ఆధారంగా ఈకేవైసీని పూర్తి చేయటం జరిగిందని గ్రామంలో ఒకటి రెండు పేర్లు పెండింగ్ ఉన్న వారిని వ్యవసాయ సహాయకులు వారిని సంప్రదించి ఈ కేవైసీ చేయడం జరుగుతుందని తెలియజేశారు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్రతి రైతు విధిగా బిల్లును తీసుకొని జాగ్రత్త చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. నరసయ్య గ్రామ రైతులు కె .అప్పారావు యం. ప్రసాదు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వై ఎస్ జగన్ పర్యటన శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సాగాలి

**- పల్నాడు ఎస్పి శ్రీనివాసరావు**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

మండలంలోని రెంటపాళ్ల గ్రామంలో వైఎస్ జగన్ పర్యటన శాంతి భద్రత లకు విఘాతం జరగకుండా పర్యటన చేయాలని పల్నాడు ఎస్పీ శ్రీనివాస రావు అన్నారు. పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో జిల్లా ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వస్తున్నట్లు సత్తెనపల్లి వైసిపి ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ వారిని అనుమతి కోరటం జరిగింద న్నారు.ఆ గ్రామంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని కొద్దిపాటి రహదారి కావటంతో కేవలం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డితో సహా 100 మందికి పర్మిషన్ ఇవ్వటం జరిగిందన్నారు.సెక్యూరిటీ కాన్వాయ్ తోపాటు మరో మూడు వాహనాలకు 100 మంది మాత్రమే పర్మిషన్ ఇవ్వటం జరిగిందనీ తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రోగ్రామ్ చేయాలని అన్నారు. ఎక్కువ మందిని కార్యకర్తలను ఏర్పాటు చేసి శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్స్ పెన్నులు పంపిణి



దుగ్గిరాల,మేజర్ న్యూస్: దుగ్గిరాల గ్రామంలోని ఎన్ ఎఫ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థు లకు మంగళవారం పద్మాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చుండూరు భాస్కరరావు నోట్స్,పెన్నులు పంపిణీ చేశారు. 20 24, 20 25వ సంవత్సరములో 500 మార్కులు పైన సాధించిన ఐదుగురు విద్యార్థులకు నోట్స్, పెన్నులు, సర్టిఫికెట్ ఫైలను పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.జయరత్నరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

**పెదకాకాని మేజర్ న్యూస్ :**



పాలస్తీనా ఇరాన్‌లపై అమెరికా పోద్బలంతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు నిరసనగా సిపిఎం సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైన పెదకాకాని ప్రధాన కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇజ్రాయిల్ ఆరు నెలల్లో పాలస్తీనా పై చేసిన దాడుల్లో 52,000 మంది పౌరులు మృతి చెందారన్నారు. అమెరికా అండ చూసుకొని నేడు ఇరాన్ పై కూడా దాడులకు తెగబడటం అంటే హేయమైన చర్య అన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానాలు యుద్ధాలన వ్యతిరేకి స్తున్న హాస్పిటల్స్ విద్యాసంస్థలు ప్రార్థనా మందిరాలు జనసం చార ప్రదేశాలలో దాడులు చేయడమంటే ఇంతకన్నా దుర్మార్గం ఇంకోటి ఉండదు అన్నారు. ఇరాన్ లోని పెట్రోల్ ఉత్పత్తులపై దాడులు చేసి కృత్రిమ పెట్రోల్ కొరతను సృష్టించి ప్రపంచాన్ని ఇబ్బందులు పెట్టే పరిస్థితులు కల్పిస్తుందన్నారు.ఏ రెండు పోరుగు దేశాలు సంతోషంగా ఉండటం అమెరికాకు ఇష్టం లేదన్నారు. వారిలో ఒకరిపై ఒకరికి అభద్రత భావం కలుగ చేసి ఆయుధాలు అమ్ముకునే వ్యాపారం చేస్తారన్నారు. భారత ప్రభుత్వం కలుగజేసుకొని యుద్ధ నివారణ చర్యలు చేపట్టాల న్నారు. సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ అమెరికా ఉక్రెయిన్, ఇజ్రాయిల్ లను రెచ్చగొట్టి రష్యా, పాలస్తీనా,ఇరాన్లపై దాడులు చేయిస్తుం దని అమెరికా సామ్రాజ్యవాద పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యుద్ధ పిపాసి ట్రంప్ వైఖరి ప్రపంచ దేశాలు అన్నింటికీ అర్థమయింది అన్నారు. ఇజ్రాయిల్ జనావాసాలపై దాడులు హర్షించదగ్గ పరిణామం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుక్కల రాఘవయ్య, ఉల్లంగుల శివయ్య, కె.సత్యనారాయణ, ఎస్.నీలాంబరం.సిపిఐ నాయకులు మహిళా సమైక్య గుంటూరు జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కార్యదర్శి కేతినేని అగస్టిన్, గ్రామ కార్యదర్శి దేవిడ్ రాజ్, దర్శి లింగారావు, గోపి సుబ్బారావు, ఆర్ శ్రీనివాసరావు, దుర్గ, సిహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆర్థిక భరోసా

**- అర్హులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మేజర్ న్యూస్:**

కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటా పండుగ వాతావర ణం నెలకొందని, సంక్షేమం, అభివృద్ధి రెండు జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఇద్దరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.2.50 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు బాధితులకు అందించామని వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసిన వెంటనే మంజూరుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో తల్లికి వందనం నిధులు జమైన తల్లిదండ్రుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని చెప్పారు. ఇకపై తమ బిడ్డల చదువులకు ఎలాంటి ఢోకా లేదనే భరోసా ప్రతి ఒక్కరిలో కనిపిస్తోందని తెలిపారు. కేవలం ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ప్రగతికి ముందడుగు పడిందని, ఇది సీఎం చంద్రబాబు నాయుడు వంటి విజనరీ లీడర్ తోనే సాధ్యమని చెప్పారు. గత ప్రభుత్వంలో కనీసం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు కూడా కేటాయించలేని స్థితిలో అధ్వాన పరిపాలన సాగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## గుర్తుతెలియని వాహనం ఢీ - ఇద్దరు మృతి

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:**

ఫిరంగిపురం మండలం మేరికపూడి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. ఫిరంగి పురం సీఐ శివరామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం... కృష్ణా జిల్లా కోడూరు మండలం నారే పాలెం గ్రామానికి చెందిన దోవారి క్రాంతి కుమార్ తన కు మేనల్లుడు అయిన దోవారి సుదర్శన్ అనువానికి రాయల్ ఎన్ఫీల్డ్ సెకండ్ హ్యాండ్ లో కొనుగోలు చేయు నిమిత్తం మెకానిక్ అయిన గమ్మిడి దుర్గాప్రసాద్(25) , అనువానితో కలిసి తిరుపతి వద్దగల పీలేరు వెళ్లినారు. అక్కడ బైక్ కొనుగోలు చేసి ముగ్గురు కలిసి అదే బైకుపై తిరిగి విజయవాడకు బయలుదేరారు. ఫిరంగిపురం మండలం, మేరికపూడి గ్రామం వద్దకు వచ్చేసరికి వారి బైకుకు ఎదురుగా గుంటూరు వైపు నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. బైక్ పై నుండి ముగ్గురు క్రింద పడగా , సుదర్శన్ అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ఇద్దరూ 108 అంబులెన్స్ లో వైద్యం కొరకు నరసరావుపేట గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం దుర్గా ప్రసాద్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. క్రాంతి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిరంగిపురం సిఐ శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యోగాను దినచర్యగా మార్చుకోవాలి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**





నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులతో కలిసి యోగా చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగాను దినచర్యగా మార్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21వ తేదీన విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించ నున్నారని ఈ కార్యక్రమానికి భరతదేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొంటారని అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## జాతీయస్థాయిలో సెయింట్ లారెన్స్ హై స్కూల్ విద్యార్థిని ప్రతిభ

గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:

గుంటూరు ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థిని బుస్రా ఫాతిమా గత సంవత్సరం జాతీయ స్థాయిలో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ సంస్థనిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో అత్యుత్తమప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో విజేతగా నిలిచింది. ఒక జాతీయ సంస్థనిర్వహించిన పోటీలలో సుమారు 80 పట్టణాలు 9,000 మంది విద్యార్థులు పాల్గొన్న భారీ స్థాయి పోటీలలో సెయింట్ లారెన్స్ విద్యార్థిని కి రీజినల్ అవార్డు సాధించటం పట్ల స్కూల్ యాజమాన్యం మంగళవారం స్కూల్ ప్రాంగణంలో విజేతగా నిలిచిన విద్యార్థినికి వారి తల్లిదండ్రులకు పెద్ద ఎత్తున సన్మాన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇంత పెద్దపోటీలో మన రాష్ట్రంలో ని గుంటూరు పట్టణం సెయింట్ లారెన్స్ స్కూల్ కి అవార్డు రావడం మన తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ హెరిటేజ్ అనే సంస్థ జాతీయ సమగ్రత,సంస్కృతి సాంప్రదాయాలు దేవాలయాలు మరియు కట్టడాలు ఇంకా ఇతర భారత దేశానికి వన్నె తెచ్చినటువంటి శిల్పాలు కట్టడాలు వీటన్నిటి మీద ఒక పెద్ద కార్యక్రమాన్ని ఈ సంస్థ చేపట్టటం ఎంతైనా అభినందనీయం. మన రాష్ట్రానికి కోఆర్డినేటర్ గా వ్యవహరి స్తున్న ఎస్ వి ఎస్ లక్ష్మీనారాయణ వారికిసహకరిస్తున్నటువంటి వేణుగోపాల్ ,రవి శ్రీనివాస్ ఇతర పెద్దలు దీంట్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు స్కూల్ డైరెక్ శ్రీకర్ తదితరులు



మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా అవార్డు పొందిన ఆదిమాన ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు కలిగే సృజనాత్మకఆలోచనలను రూపకల్పన జరిగినప్పుడే అద్భుత మైన ఆవిష్కరణలు జరుగుతాయని పేర్కొన్నారు. అవార్డు గ్రహీత ఫాతిమా మాట్లాడుతూ రంజాన్ పండగ విశిష్టత, సంప్రదాయం చిత్రకళ రూపంలో చిత్రీకరించానని అందుకు రీజనల్ స్థాయిలో అవార్డు లభించిందని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి, పోటీలు నిర్వహించిన సంస్థకు, తల్లి దండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని పేర్కొన్నారు. స్కూల్ తరఫున 2000 రూపాయలు నగదు బహుమతిని స్కూల్ డైరెక్టర్ కరస్పాండెంట్లు ప్రకటించారు. కార్యక్రమం మొత్తం కూడా విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మీనాక్షి, కళ్యాణి తదితర ఉపాధ్యాయులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామిరెడ్డి పేటలో కారు ఢీకొని అప్రమత్తత



**పల్నాడు జిల్లా, క్రైమ్ న్యూస్ :-**

నరసరావుపేట పట్టణంలోని రామిరెడ్డి పేట నవోదయ నగర్ సమీపంలో శ్రీ కాకుమాను వీరరెడ్డి రహదారి ముఖద్వారాన్ని ఓ కారు ఢీకొన్న ఘటన ఉద్రిక్తత కలిగించింది. ఈ ఘటనలో కారు కొంతదూరం నెమ్మదిగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో స్వల్ప గాయాలతో తప్పించుకున్నట్లు తెలిసింది.స్థానికుల సమాచారం మేరకు, ఈ రహదారి ముఖద్వారం రోడ్డుకు అడ్డంగా ఉండటం వల్లే ప్రమాదం చోటుచేసుకున్న దని తెలిపారు. మరోవైపు, ప్రమాద సమయంలో మైనర్ పిల్లలు కారును నడిపినట్లు స్థానికులు పేర్కొన్నారు.ఇది మరింత ఆందోళనకు దారితీసింది. అయితే, ఈ సంఘ టనలో ఎటువంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకు న్నారు. అయినప్పటికీ, రహదారి పై అలాంటి నిర్మాణాలు మరియు మైనర్లు వాహ నాలు నడిపే విషయం పై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తల్లికి వందనం పై బులుగు బ్యాచ్ విషం

## - ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి "వందనం" పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , అమలు చేస్తున్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నారు.తల్లికి వందనంపై బులుగు విషం చిమ్ముతున్నారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు. దమ్ముంటే రుజువు చేయండి. ఆధారాలు లేని ఆరోపణలు చేయడమే వైసీపీ నేతల పని. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటు. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా? జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది. ఇచ్చిన మాటను సీఎం నారా చంద్రబాబు , మంత్రి లోకేష్ బాబు నిలబెట్టుకున్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వర్తింపు అవ్వాలని నారా లోకేష్ కృషి చేస్తుంటే బులుగు ముఠా విష ప్రచారం చేస్తుంది.

నేడు విద్యార్థుల తల్లుల ముఖాలు చిరునవ్వుతో వెలుగుతుం దంటే కారణం నారా లోకేష్ . వారి ముఖాలు ఆనందంతో వెలిగిపోవడం చూసి ఓర్వలేకే ఈ తప్పుడు రాతలు, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తుంది ఈ వైసిపి ముఠా. పిల్లల స్కూలు ఫీజు కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా నారా లోకేష్ తల్లికి వందనం కార్యక్రమాన్ని తల్లులకు అందిస్తున్నారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? 67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఇందుకోసం రూ.8,700 కోట్లు విడుదల చేశాం. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని మాట ఇచ్చాం... దానిని నిలబెట్టుకున్నాం. 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తాం. వీరు సుమారు 11 లక్షల మంది వరకు ఉన్నారు. వీరి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు వేస్తాం. తల్లి లేని పిల్లలకు... వారి తండ్రికి కానీ, లేదంటే సంరక్షుల ఖాతాలో కానీ డబ్బులు జమ చేస్తాం. అలాగే అనాథలైన పిల్లలకు జిల్లా కలెక్టర్ నిర్ధారించిన తర్వాత పథకం వర్తింప చేస్తాం. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తాం. లబ్ధిపొందే విద్యార్థుల్లో బీసీలు 29.82 లక్షల మంది ఉన్నారు... ఎస్సీ విద్యార్థులు 11.76 లక్షల మంది, ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66,500 మంది, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు 8.44 లక్షల మంది ఉన్నారు. ఒక బిడ్డ ఉన్నా... నలుగురు ఉన్నా... అందరికీ తల్లికి వందనం ఇస్తున్నాం. "కేజి నుంచి పీజీ" వరకు ఉచిత విద్యను అందిస్తాను.. ఎంతవరకు చదువుకుంటే అంతవరకు చదివిస్తాను.. మేనమామగా చెబుతున్నాను" అని మాటలు చెప్పి బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది మీరు కాదా ? 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ నాలుక మడతబెట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి? పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ది చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నాడు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/ సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేరా ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది. విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్లు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న నీచ చరిత్ర మీది. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారు. నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి. కో మాత్రం కల్లో నిప్పులు పోసుకుంటున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధికంగా ఖర్చు చేస్తుంది. ఒక వైపు అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది.

## ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

- గురజాల ఎమ్మెల్యే యరపతినేని
- దమ్ముంటే లోకేష్ పై చేసిన ఆరోపణలు నిరూపించు.



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి తల్లి సంతోషంగా ఉండేలా తల్లికి "వందనం" పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద రూ.15 వేలు ఇస్తుంటే, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తల్లికి వందనంపై బులుగు విషం చిమ్ముతున్నారు. రూ.2 వేలు లోకేష్ జేబుల్లోకి పోయాయంటూ వైసీపీ నేతలు దిగజారుడు ఆరోపణలు చేయటం హాస్యాస్పదమన్నారు. దమ్ముంటే ఈ ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడమే వైసీపీ నేతల పని అన్నారు. కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటు. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా? తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా? జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది. ఇచ్చిన మాటను సీఎం నారా చంద్రబాబు , మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వర్తింపు అవ్వాలని నారా లోకేష్ కృషి చేస్తుంటే బులుగు ముఠా విష ప్రచారం చేస్తోందని యరపతినేని ధ్వజమెత్తారు. తల్లికి వందనంపై తప్పుడు రాతలు, ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా? 67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఇందుకోసం రూ.8,700 కోట్లు విడుదల చేశాం. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని మాట ఇచ్చాం. దానిని నిలబెట్టుకున్నాం. 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తాం. వీరు సుమారు 11 లక్షల మంది వరకు ఉన్నారు. వీరి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు వేస్తాం. తల్లి లేని పిల్లలకు... వారి తండ్రికి కానీ, లేదంటే సంరక్షుల ఖాతాలో కానీ డబ్బులు జమ చేస్తాం. అలాగే అనాథలైన పిల్లలకు జిల్లా కలెక్టర్ నిర్ధారించిన తర్వాత పథకం వర్తింప చేస్తాం. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తాం.లబ్ధిపొందే విద్యార్థుల్లో బీసీలు 29.82 లక్షల మంది ఉన్నారు... ఎస్సీ విద్యార్థులు 11.76 లక్షల మంది, ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66,500 మంది, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు 8.44 లక్షల మంది ఉన్నారు. బడుగు బలహీన, మైనార్టీ వర్గాలకు చెందిన 12 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది మీరు కాదా ? 2019 ఎన్నికల ప్రచారంలో "మీ ఇంట్లో ఇద్దరు పిల్లల్ని బడికి పంపండి ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తాము" అంటూ భారతి రెడ్డి ప్రచారం చేయలేదా? అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబంలో ఒక్క విద్యార్థికే రూ.13వేలు ఇస్తామంటూ నాలుక మడతబెట్టింది నువ్వు కాదా జగన్ రెడ్డి? పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హత ఉన్న ప్రతి విద్యార్థికీ లబ్ధి చేకూరుస్తుంటే బెంగళూరులో కూర్చొని జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నాడు. ప్రతి విద్యార్థి చదువుకునేందుకు దోహదపడే విధంగా నేరుగా వారి తల్లి/ సంరక్షకుని ఖాతాలో డబ్బులు వేస్తుంటే స్వాగతించకుండా తప్పుడు ప్రచారాలు చేయడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ.10 వేల కోట్లు మేరా ఖర్చు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుంది. విద్యార్థులకు పెట్టే చిక్కీలు, కోడుగుడ్డులు, కందిపప్పులో కూడా కమిషన్లు తీసుకున్న నీఛ చరిత్ర మీది. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారు. నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి %ఁ% కో మాత్రం కలల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ప. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

# జిల్లాలో జీఎస్టీ వసూళ్లు మెరుగ్గా ఉండాలి

- అధికారులు ఆదేశించిన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి
- అధికారులు సమన్వయంతో పని చేయండి
- టీడీఎస్‌లు 20లోగా జీఎస్టీ శాఖకు జమ కావాలి




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
జిల్లాలో జీఎస్టీ (రాష్ట్ర పన్నుల) వసూళ్ళు మరింత మెరుగ్గా జరిగేలా రిజిస్ట్రేషన్స్, రిటర్న్స్, కలెక్షన్స్‌కు అన్ని ప్రభుత్వ శాఖలు జీఎస్టీ (రాష్ట్ర పన్నుల) శాఖకు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి జిల్లాలో జీఎస్టీ వసూళ్లపై జీఎస్టీ (రాష్ట్ర పన్నుల) శాఖతో జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర పన్నుల ఆదాయం పెంపుదలలో భాగంగా జిల్లాలో గూడ్స్ మరియు సర్వీస్ రంగాల నుంచి జీఎస్టీ సక్రమంగా వసూలు జరిగేలా జీఎస్టీ (రాష్ట్ర పన్నుల) శాఖకు జిల్లా శాఖలు సహకరించాలన్నారు. మున్సిపల్ , పంచాయితీలలో కాంట్రాక్టర్ల నుంచి మినహాయించిన టీడీఎస్ ను పెండింగ్ లేకుండా ప్రతి నెల 20వ తేది లోపు జీఎస్టీ శాఖకు ఖచ్చితంగా జమ జరిగేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు, సర్వీస్ రంగాలలో శాఖలు వారీగా జీఎస్టీ అధికారులు కోరిన సమాచారంను వారం రోజుల్లో జిల్లా అధికారులు అందించాలన్నారు. జీఎస్టీ పన్ను చెల్లించని వ్యాపారుల నుంచి రికవరీ చేయటానికి బ్యాంకులు అవసరమైన సమాచారంను జీఎస్టీ శాఖకు అందించాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలలో పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు సకాలంలో జీఎస్టీ చెల్లించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించ చాలన్నారు. మైనింగ్ మరియు రవాణా వంటి రంగాలలోని వ్యాపారులు పన్ను ఎగవేతకు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఆదాయం పెంపుదలకు కాంట్రాక్టర్లు స్థానికంగా వనరుల సేకరణను ప్రోత్సహించేలా దిశ నిర్దేశం చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభించబడిన, ప్రక్రియలో ఉన్న వివిధ ప్రాజెక్టుల వివరాలు, భవిష్యత్ ప్రాజెక్టులు మరియు సంబంధిత జీఎస్టీ చెల్లింపు వివరాలను ఇంజనీరింగ్ విభాగాలు మరియు పరిశ్రమల శాఖ అధికారులు అందించాలన్నారు. డిఫాల్టర్లు మరియు టీడీఎస్ రిటర్న్స్, చెల్లింపు డిఫాల్టర్లు తదుపరి పనుల టెండర్లలో ప్రవేశించకుండా ఎటాచ్‌మెంట్లుకు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు అవసరమైన సహకారం అందించాలన్నారు. వృత్తి పన్నును పర్యవేక్షించడానికి సంబంధిత శాఖలు వివరాలను జీఎస్టీ శాఖకు అందించాలన్నారు. పన్ను డిఫాల్టర్ల ఎటాచ్ చేసిన ఆస్తులు రిజిస్ట్రేషన్లు నిలుపదల చేసేలా రిజిస్ట్రేషన్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. రికవరీలకు రెవెన్యూ, పోలీస్ శాఖలు జీఎస్టీ శాఖకు అవసరమైన సహకారం అందించాలన్నారు. సమావేశంలో సూచించిన అంశాలపై అన్ని శాఖలు నెల తరువాత జరిగే తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోని వివరాలు అందించాలన్నారు. జీఎస్టీ (రాష్ట్ర పన్నుల) గుంటూరు డివిజన్ 1 జాయింట్ కమిషనర్ డి.శ్రీలక్ష్మి, డివిజన్ 2 జాయింట్ కమిషనర్ బీ గీతామాధురి డివిజన్ పరిధిలోని సర్కిల్స్ వారీగా ఉన్న గూడ్స్, సర్వీస్ రంగాలకు చెందిన పన్ను వసూళ్ళు, జీఎస్టీ వసూళ్ళు మెరుగుదలకు ప్రభుత్వ శాఖల నుంచి అందించాల్సిన సమాచారం, సహకారంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కె ఖాజావలి, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి బసు, నగరపాలక సంస్థ ఇన్ చార్జి కమిషనరు ఓబులేషు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మీ, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్ ఈ బ్రహ్మయ్య, జలవనరులు, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్యశాఖ, మున్సిపల్, విద్యుత్, మైనింగ్, పీసీబీ, పంచాయితీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఇద్దరు రైతుల బలవన్మరణం





- సాగుతో నష్టాలు, ధరల పతనంతో అప్పులపాలైన రైతులు
- పురుగుమందు తాగి తనువుచాలించిన వైనం
- తూబాడు, నాదెండ్ల గ్రామాల్లో విషాదం

**యడ్లపాడు, నాదెండ్ల, మేజర్ న్యూస్**
ఆరుగాలం కష్టించి, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటంతో నష్టపోయిన ఇద్దరు రైతులు బలవన్మరణానికి పాల్పడిన విషాదకర సంఘటనలు పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంలో చోటు చేసుకున్నాయి. వివరాలలోకి వెళ్తే మండలం లోని తూబాడు గ్రామానికి చెందిన సిరిబోయిన గోపాల రావు (43), నాదెండ్ల గ్రామానికి చెందిన నాస్యం ఆదినారాయణ (45) పురుగుమందు తాగి ప్రాణాలు విడిచారు.

**రుణదాతల ఒత్తిడి, అవమానంతో కుంగిపోయి..**
తూబాడు గ్రామానికి చెందిన సిరిబోయిన గోపాలరావు (43) వ్యవసాయ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన స్వంత పొలం 30 సెంట్లు ఉంది. ప్రతి ఏటా తన స్వంత పొలంతో పాటు కొంత భూమి కౌలుకు తీసుకుని పంటలు సాగుచేస్తున్నాడు. ఈ ఏడాది ఐదెకరాల్లో మిర్చి, పదెకరాల్లో పొగాకు సాగు చేశాడు. చీడపీడల కారణంగా మిర్చి దిగుబడి రాక నష్టపోయాడు. పొగాకు సాగులో దిగుబడి బాగున్నా ధరలు పతనమవటం, కొనే నాధుడు లేకపోవటంతో ఇంటి సమీపంలోనే పొగాకు నిల్వచేసి పట్టలు కప్పి భద్రపరిచాడు. పంటల సాగులో సుమారు రూ.20–25 లక్షల వరకూ నష్టాలపాలయ్యాడు. రుణదాతల నుండి నిత్యం ఒత్తిడులు రావటంతో సతమతమయ్యేవాడు. అదీ గాక సోమవారం ఉదయం గ్రామానికి చెందిన ఓ పురుగుమందుల దుకాణదారుడు బాకీ వసూలులో భాగంగా గోపాలరావుకు చెందిన ట్రాక్టర్ను దౌర్జన్యంగా తీసుకెళ్ళాడు. దీంతో మరింత కుంగిపోయిన గోపాలరావు సోమవారం సాయంత్రం తన ద్విచక్రవాహనం తీసుకుని ఇంటి నుండి వెళ్ళిపోయాడు. రాత్రైనా ఇంటికి రాకపోవటంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు వెతుకులాట ప్రారంభించారు. మంగళవారం ఉదయం పడమర పొలం వెళ్ళే డొంక రోడ్డులో విగతజీవిగా కనిపించటంతో తోటి రైతులు కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. మృతుడి సమీపంలోనే ద్విచక్రవాహనం. చెప్పులు, పురుగుమందు డబ్బా పడి ఉన్నాయి. గోపాలరావు మృతదేహాన్ని చూడడం తోటే సభ్యులు తీవ్రవిషాదంలో మునిగిపోయారు. మృతుడికి సొంత ఇల్లు లేకపోవటంతో సోదరుని ఇంటికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య భవాని, కుమారులు వెంకటేష్, గంగాధర్ ఉన్నారు.

**అప్పులు ఒకవైపు,గిట్టుబాటు ధరలు మరోవైపు**
మండల కేంద్రమైన నాదెండ్ల రామాపురం కాలనీకి చెందిన నాస్యం ఆదినారాయణ (45) ఒక టిన్నర ఎకరం సొంత భూమితో పాటూ 70 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తుంటాడు. ఈయన తండ్రి వీరనారాయణ 2017లో గుండెపోటుతో మృతి చెందటంతో వారసత్వంగా ఎకరంన్నర సంక్రమించింది. ఈ ఏడాది 70 ఎకరాల్లో పత్తి, మిర్చి, శనగ, పొగాకు సాగు చేశాడు. పెరిగిన సాగు ఖర్చులు, తగ్గిన దిగుబడులు, ధరల పతనంతో తీవ్రంగా నష్టపోయారు. సుమారు రూ.50–80 లక్షల వరకూ అప్పులున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధతో నిత్యం మదనపడేవాడు. కుటుంబ సభ్యులతో చెప్పుకుని కుంగిపోయేవాడు. సోమవారం రాత్రి 10 గంటల దాటాక ఇంటి నుండి ద్విచక్రవాహనంపై వెళ్ళాడు. పురుగుమందు సేవించి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మంగళవారం తెల్లవారు జామున బహిర్భూమికి వెళ్ళే వ్యక్తులు మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. మృతుడి భార్య రమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడు ఆదినారాయణ ఎంతో నిజాయితీ ఉన్న వ్యక్తిగా గ్రామస్తులు చెప్పుకుం టున్నారు. పెట్టుబడి నిమిత్తం తీసుకున్న డబ్బు వడ్డీతో కలిపి చెప్పిన సమయానికి ఇచ్చేవాడని చర్చించుకుంటున్నారు. పంటల సాగులో వచ్చిన నష్టం నుండి తేరుకోలేక బలవంతంగా ప్రాణాలు తీసుకున్నాడని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఇద్దరు రైతుల మరణంతో తూబాడు, నాదెండ్లలో విషాదఛాయలు అలముకున్నాయి.